ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Thursday , February 11, 2010 8:58 hrs IST


అంతర్యామి

# ప్రేర-ణ-నిచ్చే జన-వరి

- డాక్టర్ వంగీ-పురం శ్రీనా-థా-చారి

ఓ వ్యక్తి నాలుగు రోడ్ల కూడలి వద్దకు వెళ్లి అక్కడే ఉన్న వ్యక్తితో 'అయ్యా, ఈ రోడ్డు-గుండా వెళితే ఎక్క-డికి వెళతాం? ' అని అ-డిగా-డు. ఆ వ్యక్తి 'మీరె-క్క-డికి వెళ్లాలో చెప్పండి' -అ-న్నా-డు. మొదటి వ్యక్తి తెలి-య-ద-న్నా-డు. అప్పుడా రెండో వ్యక్తి 'అయ్యా, మీరెటు వెళ్లాలో మీకే తెలి-య-న-ప్పుడు ఈ రోడ్డు ఎటు- వె-ళు-తుం-దని నన్న-డ-గడం దేనికి? మీరు ఏ రోడ్డు గుండా వెళ్లినా ఒకటే!' అని వెళ్లి-పో--యా-డు. నిజమే, ఎటు వెళ్లాలో తెలి-య-కుండా చేసే ప్రయాణం మనకు అల-సట, ఖర్చు మినహా- -అ-ది ఓ గమ్యా-నికి చేర్చదు. అందుకే కాబోలు, రోమన్లు గతాన్ని గుర్తు చేసు-కుంటూ లక్ష్యంతో కూడిన భవి-ష్యత్తు వైపు తొంగి చూసే రెండు-త-లల జేనస్ దైవాన్ని ఇష్టంగా పూజి-స్తారు. ఆ జేనస్ దేవు-డికి ప్రతీ-కగా ఆంగ్ల ప్రారంభ మాసం జన-వరి అయింది.

మనం ఎటు నుంచి వచ్చా-మ--నే-దా-నిక-న్నా ఎటు-వైపు వెళు-తు-న్నా-మ-న్నది చాలా ముఖ్యం. జీవిత గమ-నా-నికి స్పష్ట-మైన లక్ష్యం చాలా అవ-సరం. లక్ష్యంలేని జీవితం తెడ్డు-లేని పడవ లాంటిది. దారం తెగిన గాలి-పటం వంటిది. లక్ష్యం ఉన్న-వాడు దా-న్ని సాధిం-చ-వ-చ్చు, సాధిం-చ-క-పో-వచ్చు. లక్ష్యం లేని-వాడు దే-న్నీ సాధిం-చ-లేడు. సము-న్నత లక్ష్యాలు నిర్దే-శిం-చు-కో-క-పో-వడం నిజంగా నేర-మం-టారు డాక్టర్ అబ్దుల్ కలాం. 'వైఫ-ల్యాలు ఎదు-రైనా భయ-ప-డొద్దు. వాటినుంచి పాఠాలు నేర్చు-కోండి. కొత్త దారుల్లో నడి-చినవారే ఈ విజ్ఞాన యుగంలో విజే-త--ల-వుతారు' అంటా-రా-యన. జీవి-తంలో విజ-యా-లను చవి-చూ-డ--టానికి ప్రతి-భ- అవ-కా-శా-ల-కన్నా- గురి-త-ప్పని ఏకా-గ్రత, లయ-త-ప్పని దీక్ష చాలా ముఖ్యం. భూత-ద్దాన్ని చూసి మనమీ విష-యాన్ని గ్రహిం-చ-వచ్చు. ఓ కాగి-తాన్ని ఎండలో ఉంచితే ఏమీ-కాదు దానికి. అదే కాగి-తాన్ని ఎండలో భూతద్దం కింద-పె-డితే కాలి-పో-తుంది. మన దృష్టి, శక్తి సామ-ర్థ్యాలు ఒకే కేంద్ర బిందు-వైన లక్ష్యంపై పెడితే అల-వో-కగా సత్ఫ-లి-తాలు వస్తాయి.

అను-కున్న లక్ష్యం సాధిం-చ-డా-నికి అయిదు అంశాలు కీల-క-మని మాన-సిక నిపు-ణులు అంటారు. సవ్య-మైన దిశ కలిగి ఉండ-టం మొద-టిది. మనిషి లక్ష్యం నదీప్రవా-హంలా ఉండాలి. దానికి ఎత్తు-నుంచి పల్లా-నికి పారే దిశ

ఉంటుంది. సము-ద్రాన్ని చేరా-లన్న లక్ష్యం ఉంటుంది. మధ్యలో ఎన్ని రాళ్లు, మట్టిదిబ్బలు ఎదు-రైనా నదీప్రవాహం అలిగి, ఎవ-రినో నిందించి వెన-క్కి-పోదు. ఆ రాళ్లు, మట్టిదిబ్బల పక్క-నుంచి ముందుకు వెళు-తుంది. మనిషి జీవితం వర-దలా, సునా-మీలా ఉండ-కూ-డదు. వాటికి స్పష్ట-మైన దిశ, లక్ష్యం ఉండవు. అంకితభావంతో పని-చే-యడం లక్ష్య సాధ-నకు కావ-ల-సిన రెండో అంశం. పాండ-వు-లకు, కౌర-వు-లకు ద్రోణా-చా-ర్యుడే గురు-వుగా విలు-విద్య నేర్పాడు. అంకి-త-భా-వం-గల అర్జు-నుడే మేటి విలు-కాడు కాగ-లి-గాడు. లక్ష్యం సాధిం-చ-డా-నికి దృఢ-సం-కల్పం కలిగి ఉండ-టం మూడో అంశం. దృఢ-సం-కల్ప బలంతో గాంధీజీ భరత-మాత తల-రా-తను మార్చిన విధాత. తర-త-రాల యమ-యా-తన తీర్చిన మహా-త్ము-డా-యన. సూర్యు-డ-స్త-మిం-చని రాజ్యా-నికి పడ-మర దారిని చూపిన దృఢ సంక-ల్పా-బలం గాంధీది. క్రమ-శి-క్షణ కలిగి ఉండ-టం లక్ష్య-సా-ధ-నకు అవ-స-ర-మైన నాలుగో అంశం. అను-కున్న పని సాధిం-చ-డా-నికి చీమలు ఎంత క్రమ-శి-క్షణ పాటి-స్తాయో తెలుసు. క్రమ-శి-క్ష-ణతో సాధన చేసి చైనీ-యులు ఒ-లిం-పిక్ క్రీడ-లలో వంద పత-కాలు ఈ మధ్యే సాధిం-చగా మన దేశం మూడు పత-కా-ల-తోనే సరి-పె-ట్టు-కో-వడం తెలి-సిందే! ఓ ఆటలో ఆట-గాడు ఓడి-పోతే తప్పు ఆటది కాదు, ఆ ఆట-గా-డిది. చివరి గడు-వు-లోపు అను-కున్న లక్ష్యం సాధిం-చడం ఆఖరి అంశం. ఇత-రు-లను బాగా ప్రభా-వి-తం చేసే వ్యక్తులు, విజేతలు ఎప్పుడు ముగిం-చాలో నిర్ణ-యిం-చు-కుని పని ప్రారం-భి-స్తారు. వీరికి సమ-య-పా-ల-నకు సంబం-ధిం-చిన అవ-గా-హన స్పష్టంగా ఉంటుంది.

సరైన వాడకంలేని పని-ము-ట్లకు తుప్పు పట్టి-నట్లే, సక్ర-మంగా వాడు-కో-క-పోతే మనిషి --మ-నస్సుకై-నా తుప్పు తప్పదు. నిర్ల-క్ష్యా-నికి గురైన ప్రతిభ, మేధ నీర-సించి నశించిపోతాయి. ప్రతి వ్యక్తికీ జీవి-తంలో వ్యక్తి-గత, వృత్తి-గత, కుటుంబ, సామా-జిక, ఆర్థిక, ఆధ్యా-త్మిక-మ-నే ఆరు లక్ష్యాలు విధిగా ఉండి తీరాలి. -వా-టికి ఉన్న-త- విలు-వలు తోడ-వ్వాలి. నిరాశా దృక్పథం గల-వారు, ఓడి-పో-తా-మన్న భయం గల-వారు, -ఏ-దై-నా సా-ధిం-చి -తీరా-ల-న్న గాఢ-మైన వాంఛ లేని-వారు, తిర-స్కా-రా-నికి గుర-వుతా-మే-మో-నన్న అను-మా-నం-గ-ల-వారు, పనులు వాయిదా వేసే-వారు, ఆత్మ-గౌ-రవం లేని-వారు, లక్ష్యం పట్ల అవ-గా-హన లేని-వారు- లక్ష్యాలు కలిగి ఉండరు లేదా లక్ష్యా-లను అలక్ష్యం చేస్తారు. ఓ గొప్ప-కవి అన్నట్టు 'ఎవ-డి-క్కా-వా-లోయ్ ఓడి-న-వాడి సంజా-యిషీ! వాలుకు కొట్టు-కు-పో-యిన వాడికి లోకం జల సమాధి కడు-తుంది. ఒడ్డుకు చేరినవారికి లోకం -వం-గి సలామ్ కొడు-తుంది' స్పష్ట-మైన లక్ష్యంతో ముందుకు దూసు-కు పోకుంటే రేప-టి-నాడు జనా-లను తోసు-కుంటూ పోవ-లసి వస్తుంది. ఈ నూతన సంవ-త్స-రంలో గతం-కన్నా ఎక్కువ ప్రేమను అంద-రికీ పంచుతూ మన దేశాన్ని ఈ భూత-లాన్ని స్వర్గ-ధా-మంలా మార్చే లక్ష్యంతో ముందు-కు-కె-ళదాం!

Print This Page

| Your Mail Id : | |
|---|---|

| Mail This Link To email id : | | Send Link |
| --- | --- | --- |